విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 19, నవంబరు 2025

జనగణనలో కులగణన జరగాల్సిందే: సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: దేశంలో జనగణనతో పాటు కులగనన జరగాల్సిందేనని, దళితులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు సామాజిక న్యాయం ఆత్మగౌరవం కోసం జిల్లా కేంద్రంలోని స్థానిక టెక్కే మార్కెట్ యార్డ్ నుండి అబ్దుల్ కలాం ఆజాద్ సెంటర్ (మున్సిపాలిటీ) వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు సనాతన ధర్మాన్ని అడ్డుపెట్టుకొని మహిళలు దళితులు గిరిజనులు మైనారిటీలపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి మీద దాడి జరిగితే ఇంతవరకు స్పందించలేదన్నారు. మరి సామాన్యులపై దాడులు జరిగితే పరిస్థితి ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2023లో నేషనల్ క్రైమ్ రేట్ ప్రకారం దళితుల మీద 57,789, ఎస్టీలు ఆదివాసుల మీద 12950, మహిళల మీద 4.48 లక్షల దాడులు జరిగి కేసులను నమోదయ్యా యాన్నారు. దేశంలో జీవించాలంటే కేవలం హిందువుల మాత్రమే ఉండాలన్న నిర్ణయానికి బిజెపి, ఆర్ఎస్ఎస్ హిందుత్వ శక్తులు అరాచకాలను సృష్టిస్తున్నారన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన 73, 74 ఆర్టికల్ ప్రకారం ప్రతి మనిషికి స్వేచ్ఛ, సమానత్వం ఉందన్నారు. ఇటీవల బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికలను చూస్తుంటే నరేంద్ర మోడీ నియంతృత్వ పాలనకు ఉదాహరణ అన్నారు. దేశంలో స్వతంత్ర దర్యాప్తు సంస్థలైన ఆర్బిఐ, ఈసి, సిబిఐ, ఈడి సంస్థలను నరేంద్ర మోడీ తమ గుప్పెట్లో పెట్టుకొని పరిపా లిస్తున్నరన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులు కలిసి దళితులు, గిరిజనులు మైనారిటీలపై దాడులు చేస్తున్నారన్నారు. దేశంలో అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు జడ్జి పైన దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేసి విచారించలేదన్నారు. నరేంద్ర మోడీ అరాచక పాలనకు బీహార్ రాష్ట్రంలో జరిగినటువంటి ఎన్నికలే ఉదాహరణ అన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎలక్షన్లకు ముందు లేదా ఎన్నికల తర్వాత జవాన్లపై దాడులు జరుగుతు న్నాయన్నారు. నరేంద్ర మోడీకి తెలిసిందల్లా దేశాన్ని అంబానీ, అదానీలకు పంచి పెట్టడమే అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య

మాట్లాడుతూ బిజెపి మతోన్మాద ఫాసిస్ట్ శక్తులు మణిపూర్ రాష్ట్రంలో గిరిజనులు, దళితులు, మహిళల పైన జరుగుతున్న దాడులను ప్రపంచ దేశాలే ఖండించాయన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కాలింగిరి రాముడు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రాధాకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, ఎన్నా భార్గవ్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.రియాజ్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి.హరినాథ్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య యాదవ్, మహానంది మండలం కార్యదర్శి సామేలు, ఆత్మకూరు తాలూకా కార్యదర్శి ప్రతాప్, సిపిఐ నాయకులు, సంజీవులు, ప్రతాప్, నర్సింహులు, జిలాని భాష, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు ముత్తు జాబి, వందలాదిమంది సిపిఐ నాయకులు, మహిళా సంఘం నాయకురాళ్లు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల బాధ్యత లేదా : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: నంద్యాల జిల్లా కేంద్రంలోని అపరిశుభ్రంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థుల ఆరోగ్యపట్ల అధికారులకు బాధ్యత లేదా అని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ ప్రశ్నించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి ప్రభుత్వ జూనియర్ ఎస్సి1, ఎస్సి2, ఎస్టీ బాలుర హాస్టల్స్‌కు వెళ్లి అక్కడ పరిస్థితులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పేద, మధ్యతరగతి కుటుం బాలకు చెందిన విద్యార్థులు చదివే ప్రభుత్వ ఎస్సి1, ఎస్సి 2, ఎస్టీ బాలుర హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యాల పట్ల అధికా రులకు బాధ్యత లేదని, హాస్టల్ విద్యార్థుల పరిసరాలు శుభ్రంగా పెట్టడంలో హాస్టల్ వార్డెన్ లు విఫలమయ్యారని ఆరో పించారు. హాస్టల్ పరిసరాలు శుభ్రంగా లేదని, నీరు నిల్వ ఉండడంతో వాటి మీద దోమలు వాలి అదే దోమలు విద్యార్థులను కుట్టడం వల్ల అనారోగ్యం పాలవు తున్నారన్నారు. నంద్యాల పట్టణంలోని మురికి నీరంతా హాస్టల్ ఆవరణ పక్కనే వెళ్లడం వలన అక్కడే నీరు ఆగిపోతుందనీ, విద్యార్థులకు దుర్వాసన వస్తున్నా పట్టించు కునే నాథుడు లేరన్నారు. అధికారులు ఎమ్మెల్యేల కొడుకు లను, మంత్రి కొడుకులను ఈ విధంగా ఉంటే వారి పిల్ల లని ఇలాంటి ప్రదేశంలో, హాస్టల్స్‌లో వారి పిల్లలను వది లేస్తారా అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మతేష్, సూరి పాల్గొన్నారు.

మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలో రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగు పేట, గంగమ్మ గుడి కాలనీ, ఆర్టీసీ బస్టాండ్, వాకింగ్ ట్రాక్, ఎల్ ఐసీ ఆఫీసు నూతన డ్రైనేజ్ రహదారుల పనులను, కూరగాయల మార్కెట్ ను పరిశీలించారు. ఆయా అభివృద్ధి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ నాగ శ్రీనివాసులు, అధికారులు మంత్రి పిఏలు మురళీమోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రామలింగారెడ్డి, కళ్యాణి, పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, భానుముక్కల సొసైటీ చైర్మన్ అత్తర్ కలాం, శ్రీనివాస్ రెడ్డి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో దాసరి సీతారామయ్య (62) అనే అవివాహితుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సీఐ రమేష్ బాబు మంగళవారం తెలిపారు. సీతారామయ్య తమ్ముడి దగ్గర ఉంటూ గత రెండేళ్ల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిపారు. తన వలన కుటుంబ సభ్యులు బాధపడుతున్నారంటూ మనోవేదనకు గురైన సీతారామయ్య ఇంటి కిటికీ ఉండే ఇనుపకడ్డీకి నైలాన్ తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుని తమ్ముడు రామలింగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ నెల 21న హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో గల జడ్పీహెచ్ హైస్కూల్ క్రీడా మైదానంలో ఈనెల 21వ తేదీన జూనియర్ బాయ్స్ ఇంటర్ డిస్టిక్ హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్టు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు పిడుగురాళ్లలో డిసెంబర్ 1,2 తేదీలలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ 39 వ సబ్ జూనియర్ బాలికలు, 47వ జూనియర్ బాయ్స్ ఇంటర్ నిర్వహించే పోటీలలో పాల్గొంటారని జడ్పీహెచ్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ సురేష్ తెలిపారు. సెలక్షన్‌లో పాల్గొనే క్రీడాకారులు 21 తేదీన ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 10 గంటలకు హాజరు కావాలని తెలిపారు. మరింత సమాచారం కొరకు 9502386297, 8985291148 నెంబర్లను సంప్రదించాలన్నారు.

జాలరుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - వెలుగోడు : శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం వెలుగోడు పట్టణంలోని రిజర్వాయర్ నందు చేపల పెంపు అభివృద్ధి కోసం చేప పిల్లలను వదిలారు. కూటమి ప్రభుత్వం జాలర్ల అభివృద్ధి కి కృషి చేస్తుందని అన్నారు. ఎంపిడిఓ మధు సుధన రెడ్డి, కూటమి నాయకులు అబ్దుల్ కలాం, రఘుస్వామి రెడ్డి, మండ్ల శంకర రెడ్డి, ఎల్లాల కృషుడు, ఖలీల్, మోమిన్ రసూల్ బెస్త నాయకులు తెలుగు రమణ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-అవుకు: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో మంగళవారం భాగంగా బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి పి.రామదాసు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్స్, పరుగు పందెం పోటీలు నిర్వహించామని అన్నారు. బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర్య ఉద్యమకారులపై వ్యాసరచన పోటీలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లీశ్వరి, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విజయ కుమారి, ప్రత్యూష, విజయలక్ష్మి, బాష, సుబ్బరాయుడులు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర- కొత్తపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు తెలిపారు. మంగళవారం మండలంలోని గోకవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోకవరం నందు క్రీడా మైదానంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఖోఖో కోర్టు ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి అన్నారు. విద్యార్థులకు క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని కలగజేస్తాయి అన్నారు. క్రీడల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థి చదువులో బాగా రాణిస్తారు అన్నారు. నూతనంగా పాఠశాలకు వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ తన స్వంత ఖర్చులతో రూ.4 వేలతో కోర్ట్ స్తంభాలను కొని కోర్ట్ తయారు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయులు వెంకటస్వామి, వేంకటాద్రి, సురేంద్ర కలిముల్లా పాల్గొన్నారు.

22న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ: స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశంలో ఈనెల 22వ తేదీ శనివారం రోజున మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశం ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి జెడ్పిటిసితో పాటు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు హాజరు కావాలన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలన్నారు. మొత్తం 18 అజెండా అంశములపై సమీక్ష ఉంటుందన్నారు.

కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా: మండలంలోని తంగడంచ గ్రామ అంచె నుండి పారుమంచాల వరకు రోడ్డు వేసిన కాంట్రాక్టర్ నాసిరకంగా రోడ్డు వేసి అవినీతికి పాల్పడ్డాడని అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి తక్షణమే అతని కాంట్రాక్టు రద్దు చేయా లని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు తెలిపారు. పారుమంచాల నుండి సిద్దే శ్వరం వరకు రోడ్డు నాసిరకంగా రోడ్లు వేసి ధనార్జనే ధ్యేయంగా అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై రోడ్లు నాసిరకంగా వేశారని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రమేష్ బాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం పారమంచాల రోడ్డును సిపిఐ మండల నాయకులు మక్బూల్ బాష, రాజులతో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు వేసే కాంట్రాక్టర్లు నాసిరకంగా వేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు రోడ్లకు కేటాయిస్తే అదే అదునుగా భావించిన కాంట్రాక్టర్లు అధికారులతో కుమ్మక్కై ముడుపులకు ఆశపడి అధికారులను తమ చేతుల్లో పెట్టుకొని రోడ్లు నాణ్యతగా వేయడంలో విఫలం చెందా రన్నారు. మండల పంచాయతీరాజ్ అధికారి గత పదేళ్ల నుండి ఇక్కడే పనిచేస్తున్న కాంట్రాక్టర్ల విషయంలో ఏమి చర్యలు తీసుకోవడం లేదన్నారు. రోడ్ల నాణ్యత పై అనేకసార్లు మండల పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. రోడ్లు దెబ్బ తినడం వల్ల అనేక చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆక్సిడెంట్లతో ప్రాణాలు కోల్పోతున్నారని గర్భిణీ స్త్రీల పరిస్థితి అగమ్య గోచరంగ మారిందన్నారు. రోడ్లు వేసిన కాంట్రాక్టర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంటాక్ట్ రద్దు చేయాలని గతంలో కూడా అనేక ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. వీరి వల్ల కోట్ల రూపాయలు వృధా తప్ప ఉపయోగం లేదన్నారు. అధికారులు నిమ్మకు నిరెతినట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలోసిపిఐ నాయకులు రాజు, మల్లయ్య, వెంకటేశులు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జాతీయ రహదారిలో జరుగుతున్న ప్రమాదాల నివారణకు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే అఖిలప్రియ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. మంగళవారం ఆమె ఆళ్లగడ్డ శివారులోని అహోబిలం బైపాస్ రోడ్డు, దోస హౌస్, టిడ్కో గృహ సముదాయాల దగ్గరుగా వెళ్లే సర్వీస్ రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక పరిస్థితులు, రహదారి నిర్మాణ లోపాలు, ట్రాఫిక్ సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయన్న అంశంపై ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్, పట్టణ సీఐ యుగంధర్ తో చర్చించిన ఎమ్మెల్యే నేషనల్ హైవే అధికారులతో సమన్వయం చేసి తక్షణమే సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన మరమ్మతులు, సూచిక బోర్డులు, సేఫ్టీ మెజర్లు తక్షణం అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. టిడ్కో గృహాల వద్ద కొద్దిరోజుల క్రితం యాక్సిడెంట్ జరిగి ఒకరు మృతి చెందారు. టిడ్కో గృహాల వద్ద ఒకే రూటు ఉండడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆళ్లగడ్డ ఎంట్రన్స్ దగ్గర, భూమా ఘాట్ దగ్గర అండర్ బ్రిడ్జికి నేషనల్ అవే అధికారులు ప్రపోజల్ పెట్టడం జరిగిందని, త్వరలోనే వీటిని పూర్తి చేసి ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని ఆదేశించారు. గుంతలు పడిన రోడ్లను పూడిపించేలాగా నేషనల్ హైవే అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు.

దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులను ఖండించాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : కేంద్రంలో మోది అధికారం చేపట్టి 11 ఏళ్ళ కాలంలో దళిత గిరిజన మైనార్టీ వర్గాలపె దాడులు మితిమిరిపోతున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాం మూర్తి, సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక పటేల్ సెంటర్ నందు సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మగౌరం కోసం పట్టణ సమితి కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ కనుసన్నలలో రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తుందని విమర్శించారు. గత స్థానిక సంస్థలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థల పదవులను బీసీలు కోల్పోయారని, తెలంగాణ మాదిరిగా ఏపీలో జనగణనలో, కులగణన చేపట్టి కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగేంద్ర, రాముడు, రవికుమార్, మాలిక్, వాసవి శ్రీనివాసులు, షేక్షావలి, వీరస్వామి, మాబాష, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మె

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: నంద్యాల పురపాల శాఖలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24, 26 తేదీల్లో ఏఐటియుసి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి మెరుపు సమ్మె చేయనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య మాట్లాడుతూ 15 నెలలుగా నంద్యాల మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన స్థానిక మునిసిపల్ కమిషనర్ గాని, రాష్ట్ర స్థాయి అధికారులు గానీ, రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, తప్పని పరిస్థితిలో తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం విధులు బహిష్కరించి మెరుపు సమ్మె చేయనున్నట్లు ఈ సందర్భంగా హెచ్చరించారు. శానిటేషన్ వర్కర్లకు కనీసం పొరకలు, కాలువలు ఎత్తడానికి కావలసిన పరికరాలు, హెల్త్ కిట్స్, చెప్పులు, కొబ్బరి నూనె, సబ్బులు యూనిఫామ్స్ కూడ కార్మికులకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెప్పడం అధికారులకు, పాలకులకు ఏమాత్రం బాధ్యత ఉందో అర్థం అవుతుందన్నారు. అనేకమంది శానిటేషన్ కార్మికులు మరణించారని, వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగంలోకి తీసుకోవాలని ఎన్నోసార్లు విన్నవించి ఆందోళన నిర్వహించిన పట్టించుకోవడం లేదని, కనీసం రాష్ట్రస్థాయి అధికారులు మరణించిన వారి కుటుంబంలో నుండి ఉద్యోగంలోకి తీసుకోవాలని చెప్పినా పెడచెవిన పెడుతున్నారన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కనీస వేతనం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆదేశం ఉన్నా పట్టించుకోని ఈ పాలకుల కార్మిక పేదల ద్రోహానికి వ్యతిరేకంగా విధులు బహిష్కరించి మెరుపు సమ్మెకు వెళుతున్నామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య రమేష్ బాబులు హెచ్చరించారు. జిల్లా డిప్యూటీ కార్యదర్శి రమేష్ బాబు, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఓబులేష్ నంద్యాల మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రతాప్, రంజిత్, శివరాముడు పబ్లిక్ టాయిలెట్ వర్కర్ యూనియన్ నాయకురాలు ఈశ్వరమ్మ సుబ్బమ్మలు మున్సిపల్ కార్యాలయం ముందు ముఖ్య నాయకుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ పబ్బతి వేణు పెత్తనాన్ని అరికట్టండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: పట్టణానికి చెందిన బిల్డర్ పబ్బతి వేణుకు 150 ఏళ్ల చరిత్ర గల మున్సిపాలిటీని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తనకు అప్పగించినట్లు, మంత్రి పేరును అప్రతిష్టపాలు చేస్తూ ప్రభుత్వధనాన్ని నిర్వీరం చేస్తూ మున్సిపాలిటీలో పెత్తనం చలాయిస్తున్న పబ్బతి వేణును అదుపులో పెట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు అన్నారు. నంద్యాల సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, కార్యవర్గసభ్యులు భార్గవ్, ఎస్.సుంకయ్య, పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ పట్టణంలో బిల్డర్‌గా వ్యవహరిస్తూ పీఎవీ పేరు మీద దాదాపు 30 బిల్డింగులను మున్సిపాలిటీ అప్రూవల్ లేకుండా ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మించడం జరిగిందని, కట్టిన బిల్డింగులకు పన్నులు కట్టకుండా కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత మంత్రి ఫరూక్ పేరు చెప్పుకొని మున్సిపాలిటీలో పెత్తనం చెలాయించడం, నిరుద్యోగులకు ఉద్యోగాలిప్పిస్తానని లక్షలు గుంజడం, కొత్త బిల్డింగులకు అప్రూవల్ ఇప్పిస్తానని లక్షలాది రూపాయలు తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో చైర్మన్ తానే అని చెప్పుకుంటూ అధికారులను తన చెప్పు చేతుల్లో పెట్టుకోవడం దుర్మార్గమన్నారు. పట్టణంలోనే కాకుండా చుట్టు పక్కల గ్రామాలలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, పరిసర ప్రాంతాలలో ఉన్న పంట పొలాలను కొనుగోలు చేసి వెంచర్లు వేయడం జరుగుతుందని, వాటితో పాటు అనేక అవినీతి, ప్రభుత్వ, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని పబ్బతి వేణుపై మంత్రి, ప్రభుత్వ అధికారులు సరైన చర్యలు చేపట్టకపోతే సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సరైన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

ఘనంగా రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవాన్ని మంగళవారం సమితి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సమితి ఉపాధ్యక్షులు వైయస్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. నాటి నైజాం నవాబ్ తన రాజ్యానికి సైనిక సహాయం పొందడానికి రాయలసీమను బ్రిటిష్ వారికి వదలివెళ్ళిన తర్వాత ఈ ప్రాంతాన్ని సీడెడ్ జిల్లాలుగా పిలిచేవారు. ఆ పదంపై అసంతృప్తితో ప్రజలు దత్త మండలం అని పిలవడం ప్రారంభించారు. నంద్యాలలో జరిగిన ఆంధ్ర మహాసభలో భాగంగా నవంబర్ 18, 1928న జరిగిన దత్తమండల సమావేశంలో చిలుకూరి నారాయణ రావు దత్త మండలాన్ని రాయలసీమగా పేరు మార్చాలని తీర్మానం ప్రవేశపెట్టగా నాయకులు మద్దతు తెలిపారు. అప్పటి నుంచి రాయలసీమ అనే పేరు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. ఈ నేపథ్యంలో నవంబర్ 18న ప్రతి సంవత్సరం సాధన సమితి ఆత్మగౌరవ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాయలసీమ ప్రజలకు రాజ్యాంగం, రాష్ట్ర విభజన చట్టం, శ్రీబాగ్ ఒప్పందం ద్వారా లభించిన హక్కులు ఇప్పటికీ పూర్తిగా అమలు కాలేదని, పాలకులు నిరంతరం ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారని, ప్రజల్లో అవగాహన పెంచి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతోనే రాయలసీమకు న్యాయం సాధ్యమని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆంధ్రా బ్యాంక్ ఏజియం శివనాగిరెడ్డి, మహేశ్వరరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, అసదుల్లా, మనోజ్ కుమార్ రెడ్డి, మహబూబ్ భాష, కొమ్మా శ్రీహరి, పట్నం రాముడు, రాఘవేంద్ర గౌడ్, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలోని కోటపాడు గ్రామానికి చెందిన మాదిగ నడిపి ఓబులేష్ (60) టిడిపి కార్యకర్త రోడ్డు ప్రమాదానికి లోనై మృతి చెందాడని, ఆ కుటుంబానికి అండగా ఉంటామని టిడిపి గ్రామ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. ఈనెల 15న సంజామల మండలం పేరుసోమల పెద్ద బ్రిడ్జి వద్ద వాహనం తగిలి ఓబులేసు తీవ్రంగా గాయపడగా కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని మంగళవారం మృతి చెందాడు. ఓబులేష్ టిడిపిలో సభ్యత్వం కలిగి సభ్యుడిగా ఉన్నాడని తెలిపారు. టిడిపి నాయకులు ఎంవి శివరామిరెడ్డి, శివారెడ్డి తదితరులు ఓబులేసు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు టిడిపి అండగా ఉంటుందని తెలిపారు.

కొడుకు చేతిలో మోసపోయా.. న్యాయం చేయండి : ఓ తల్లి ఆవేదన

విశాలాంధ్ర - ఆత్మకూరు: మండల పరిధిలోని శ్రీపతిరావుపేట గ్రామానికి చెందిన శివమ్మ వృద్ధురాలు కన్న కొడుకు చేతిలో మోసపోయానని, తన పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమిని తపకు మాయమాటలు చెప్పి తన మీద రిజిస్టర్ చేయించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాకు ఆరుగురు సంతానమని తెలిపారు. మూడో కుమారుడు తాను అనారోగ్య స్థితిలో ఉన్నప్పుడు డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్లి తనతో రిజిస్టర్ కాగితాలపై సంతకాలు చేయించి అక్రమంగా రెండు ఎకరాల పొలాన్ని ఆన్లైన్లో ఎక్కించుకున్నారని కన్నీరు పెట్టుకున్నారు. తన బాగోగులు చూసుకొని వృద్ధాప్యంలో నిన్ను పోషిస్తానని చెప్పి, తనను రోడ్డున పడవేశారని తెలిపారు. ఏదేమైనా వంశపార్యపరంగా వచ్చే ఆస్తిని అందరికీ సమానంగా పంచటానికి నిశ్చయించుకున్నారని అన్నారు. తప్పుడు రిజిస్టర్ చేసుకున్న తన కన్నా కొడుకపై చొరవ తీసుకొని, రిజిస్టర్‌ను తనా పేరు మీద తిరిగి నమోదు చేయాలని అధికారులను వేడుకున్నారు. చట్టపరంగా తనకు న్యాయం కల్పించాలని ఆర్డీవో కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తప్పుడు రిజిస్టర్‌ను వెంటనే రద్దు చేయాలని కోరారు.

కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని దొర్నిపాడు గ్రామానికి చెందిన దుర్వేసి నాగేంద్ర గత కొద్ది రోజుల క్రితం చింతకుంట్ల గ్రామం వద్ద బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందాడు. టిడిపి సభ్యత్వ నమోదు ఉండడం వలన, టిడిపి పార్టీ నుంచి ప్రమాద బీమా తరుపున ఇన్సూరెన్స్ రూ.5 లక్షల చెక్ మంజూరు అయింది. మంగళవారం ఎమ్మెల్యే స్వగృ హంలో టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి దుర్వేసి నాగేంద్ర భార్య దుర్వేసి లక్ష్మికి ఇన్సూరెన్స్ రూ.5 లక్షల చెక్కును అందించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కోవెలకుంట్ల శాఖ గ్రంథాలయ అధికారి జి.బాల తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వాతంత్ర ఉద్యమంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి పోటీతత్వ పరీక్షలకు హాజరై బహుమతులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, బి.తిరుపతి రెడ్డి, గిద్దలూరు బీడీసీ గ్రంథాలయ నిర్వాహకులు టి.మద్దిలేటి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఎంఏ నూతన అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపిన నంద్యాల రెడ్ క్రాస్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల ఐఎంఎ శాఖకు అధ్యక్ష, కార్యదర్శులుగా నూతనంగా ఎన్నికైన ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీలను నంద్యాల రెడ్ క్రాస్ బృందం కలిసి దుశ్శలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసింది. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ డాక్టర్ మమతారెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, రెడ్ క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ భాష, రాధాకృష్ణ, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాలకు, అవగాహన సదస్సులకు, ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ శిక్షణ తరగతులకు రెడ్ క్రాస్‌కు సహకరించాలని వారిని కోరగా సానుకూలంగా స్పందించారు.

అయ్యప్ప స్వాముల పడిపూజ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని సీఐ రమేష్ బాబు తన క్వార్టర్స్ నందు అయ్యప్ప మాలదారు స్వాముల పడిపూజను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప మాలదారులు అయ్యప్ప మాలదారులు, శివ స్వాములు పూజా కార్యక్రమంలో పాల్గొనారు. స్వామి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో అయ్యప్ప మాల దారులు శివ స్వాములు పూజా కార్యక్రమానికి తరలివచ్చారు. అనం తరం సీఐ ఆధ్వ ర్యంలో స్వాములకు బిక్షగావించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 19, నవంబరు 2025

ఉల్లి పంటలను పరిశీలించిన కేంద్ర బృందం

తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర – ఆదోని క్రైం: వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందుగానే సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఆదేశించారు. మండలంలోని 104 బసాపురం గ్రామంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో జరుగుతున్న మరమ్మతులు, నీటి నిల్వ సామర్థ్యాన్ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ ట్యాంక్‌కు సంబంధించిన అన్ని మరమ్మతు పనులను నవంబర్ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డిసెంబర్ చివరి నాటికి ట్యాంక్ పూర్తి సామర్థ్యంతో నీటిని నిల్వ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ 3,110 మిలియన్ లీటర్ల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం కలిగి ఉన్నప్పటికీ, ప్రస్తుతం కేవలం 20 శాతం మాత్రమే నీరు ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రాబోయే వేసవిలో పట్టణ ప్రజలకు త్రాగునీటి కొరత రాకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. అంతకుముందు సీసీఐ ద్వారా కొనుగోలు చేసే పత్తి జిన్నింగ్ ఫ్యాక్టరీలలో రైతులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్లో ప్రజలకు జిల్లా కలెక్టర్ తన చేతులతో అన్నం వడ్డించారు. పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపుతామని జిల్లా కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, తహసీల్దార్ రమేష్, ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ నాసిర్ ఉసేన్, మున్సిపల్ డిప్యూటీ ఇంజినీర్లు వెంకట చలపతి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర – కోడుమూరు: జిల్లాలో ఉల్లి పంటలకు భారీగా నష్టం వాటిల్లిన నేపథ్యంలో కేంద్ర వ్యవసాయ శాఖ నుంచి వచ్చిన ఉన్నతాధికారుల బృందం మంగళవారం మండలంలోని ప్యాలకుర్తి గ్రామ పరిధిలో పర్యటించింది. గ్రామానికి చెందిన రైతులు సాగుచేసిన ఉల్లి పంటలను పరిశీలించిన కేంద్ర బృందం ఉల్లి పంట సాగు, పంట దిగుబడి, మార్కెట్ సౌకర్యం, వర్షాభావ పరిస్థితులు, పురుగులదాడి, నీటి కొరత, రైతులకు ఎదురవుతున్న ఆర్థిక నష్టాలు తదితర అంశాలను సమగ్రంగా అధ్యయనం చేసింది. భారత ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ, న్యూఢిల్లీకి చెందిన హార్టికల్చర్ టెక్నాలజీ విభాగం కేంద్ర ఉద్యాన మంత్రిత్వ శాఖ డిప్యూటీ కమిషనర్ బిజే బ్రహ్మ నేతృత్వంలోని కేంద్ర బృందం స్థానిక రైతు మోదీన్ పొలంలోని ఉల్లి పంటను పరిశీలించింది. డాక్టర్ బీజె బ్రహ్మ తోపాటు కేంద్ర బృందం సభ్యులు మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ విభాగానికి చెందిన అండర్ సెక్రటరీ కె.మనోజ్, న్యూఢిల్లీ పెస్ట్ మేనేజ్‌మెంట్ (పీఎం) డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ రాజీవ్ కుమార్, హార్టికల్చర్ స్టాటిస్టిక్స్ యూనిట్ (గణాంక విభాగం)కు చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ కె.హేమంగ్ భార్గవ్, జాతీయ ఉద్యాన అభివృద్ధి, పరిశోధనా సంస్థ (ఎన్‌హెచ్ ఆర్‌డీఎఫ్) కర్నూలు సెంట్రల్ హెడ్.శరవణన్ తదితర ఉన్నతాధికారులు ఉల్లి రైతులతో చర్చించారు. సమావేశంలో కేంద్ర బృందం రైతులను పలు కీలక అంశాలపై ప్రశ్నలు అడిగి వివరాలు సేకరించింది. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్‌లో పండే ఉల్లిని గోదాముల్లో నిల్వ ఉంచే అవకాశం ఉందా అని అధికారులు ఆరా తీశారు. దీనిపై రైతులు స్పందిస్తూ ఈ ప్రాంతంలో ఖరీఫ్ ఉల్లి 15 రోజులకు మించి నిలువ ఉండదని, గోదాముల్లో నిల్వ చేయగలిగే రకం కాదని స్పష్టంచేశారు. ఖరీఫ్ పంట దిగుబడి గురించి అడగ్గా,రైతులు ఎకరాకు సుమారు 60 క్వింటాళ్లు మాత్రమే వస్తుందని తెలిపారు. మహారాష్ట్ర ప్రాంతంలో పండించే ఉల్లిరకాన్ని ఇక్కడ సాగు చేయవచ్చు కదా అని అధికారులు సూచించగా అది ఇక్కడి భూముల్లో వాతావరణానికి అనుకూలం కాదనీ, దిగుబడి రాదనీ రైతులు వివరించారు. రబీ సీజన్లో అయితే ఎకరాకు 150 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని పాలకుర్తి రైతులు తెలిపారు. ఏ సీజన్ లోనైనా ఉల్లికి ప్రభుత్వ మద్దతు ధర కనీసం రూ.1800 – రూ.2 వేల మధ్య ఉండాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లి పంట ఎకరాకు దాదాపు రూ.1లక్ష పెట్టుబడి ఖర్చు అవుతోందని వివరించారు. ఈ ఏడాది సాగు వివరాలపై ఆరా తీయగా మొక్కజొన్న ధరలు ఆకర్షణీయంగా ఉండడంతో ఉల్లి సాగు 50శాతం మాత్రమే జరిగిందని, మిగతా రైతులు మొక్కజొన్న వైపు మొగ్గు చూపారని తెలిపారు. పెట్టుబడులు, దిగుబడి తగ్గుదల,పురుగుల తీవ్రత, సాగునీటి కొరత,మార్కెట్‌లో ధరల పతనం, మద్దతు ధర అవసరం వంటి పలు అంశాలను బృందం నిశితంగా నమోదు చేసుకుంది. మండలంలో ఉల్లి పంటలు విస్తృతంగా దెబ్బతిన్న నేపథ్యంలో ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై రైతుల సూచనలను తీసుకున్నారు. పర్యటన అనంతరం జిల్లాలోని ఉల్లి పంట నష్టాల పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. త్వరలో ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసుకుంటుందన్న ఆశాభావం రైతులు వ్యక్తం చేశారు. మండల ఉద్యాన శాఖ ధికారి మదన్ మోహన్, రైతులు వెంకటేశ్వర రెడ్డి, భాస్కర రెడ్డి, షఫీ, వెంకటప్ప, గణేష్, జుట్ల వెంకటేశ్వర్లు, సుధాకర్, బాష తదితరులు పాల్గొన్నారు.

హిడ్మా ఎన్‌కౌంటర్‌పై న్యాయవిచారణ జరపాలి

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు: ఆంధ్ర, తెలంగాణ సరిహద్దుల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి గ్రామంలో మావోయిస్టు ప్రముఖ నాయకుడు హిడ్మా ఆయన భార్య, మరికొందరు మావోయిస్టులను పట్టుకొని బూటకపు ఎన్కౌంటర్ పేరుతో దుర్మార్గంగా హతమార్చరాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఓ ప్రక్కనలో తెలిపారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ముందుకొచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మొండిగా 2026 మార్చి ఆఖరి నాటికి నక్సలైట్లు, మావోయిస్టులను అంతం చేస్తామని హత్యాకాండ కొనసాగిస్తూ దేశ పౌరులను చంపుతుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. బూటకపు ఎన్కౌంటర్లు, హత్యాకాండ ఆపి, ఇప్పటికైనా మావోయిస్టులతో శాంతి చర్చలు సంప్రదింపులు జరిపి మావోయిస్టులు ఉంచుతున్న ప్రజా సమస్యలను కొన్నిటినైనా పరిష్కరించాలన్నారు.

బోధన నాణ్యతను మెరుగుపరచాలి

విశాలాంధ్ర – పెద్దకడబూరు: పాఠశాలల్లో బోధన నాణ్యతను మెరుగు పరచేందుకు చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి రామ్మూర్తి పరిశీలకులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రిఫ్రెషర్స్ ట్రైనింగ్ ఫర్ టీచ్ టూల్ పై పరిశీలకులకు రెండు రోజుల పాటు శిక్షణా కార్యక్రమంను మండల విద్యాధికారి రామ్మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం పాఠశాలల్లో బోధన నాణ్యతను పరిశీలించి, మెరుగుపరచడానికి ఈ టూల్ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. శిక్షణా తరగతుల్లో పరిశీలకులు అన్ని విషయాలు తెలుసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలకు వెళ్లి బోధన నాణ్యతను పరిశీలించి ఉపాధ్యాయులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్స్ విజయ కుమారి, రాజ్యలక్ష్మి, పరిశీలకులు చంద్రపాలు, వీరేష్, ఆజమ్ పఠాన్, లక్ష్మన్న, నబిసాహేబ్, కృష్ణాచారి, తిరుమలేష్, సునీత, ఉమాదేవి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆరో తరగతి ప్రవేశం కొరకు అడ్మిట్ కార్డులు విడుదల

విశాలాంధ్ర – ఎమ్మిగనూరు రూరల్: 2026-27వ విద్యా సంవత్సరం కోసం జవహర్ నవోదయ విద్యాలయ బనవాసిలో ఆరో తరగతిలో ప్రవేశానికి, జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష డిసెంబర్ 13 (శనివారం) నిర్వహిస్తున్నట్లు జవహర్ నవోదయ విద్యాలయ బనవాసి ప్రిన్సిపాల్ ఇ.పద్మావతి తెలిపారు. రిజిస్ట్రేషన్ నెంబర్, పాస్ వర్డ్‌గా పుట్టిన తేదీని ఉపయోగించుకొని అభ్యరులందరూ అడ్మిట్ కార్డులను, హాల్ టికెట్లను ఈ క్రింద తెలియబరిచిన వెబ్ సైట్ నుండి రేపటినుండి డౌన్‌లోడ్ చేసుకోవలసిందిగా జవహర్ నవోదయ విద్యాలయ బనవాసి ప్రిన్సిపాల్ ఇ.పద్మావతి ఓ ప్రకటనలో తెలిపారు. https://cbseitms.rcil.gov.in/nvs/AdminCard/ Admin Card. అభ్యర్థులు ఏమైనా సందేహాల నివృతి కొరకు 085212-29454 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

విస్తరణ పనులు మరింత వేగవంతం చేయండి

విశాలాంధ్ర – కర్నూలు సిటీ : నగరంలోని కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ పనులు మరింత వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో పట్టణ ప్రణాళిక విభాగం, ఆర్ అండ్ బీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రహదారి విస్తరణలో ప్రభావితమవుతున్న 180 ఆస్తుల్లో ఇప్పటివరకు 50 మంది యాజమానులు ముందుకొచ్చి అవసరమైన పత్రాలు సమర్పించారని తెలిపారు. మిగిలిన యాజమానులు త్వరగా సహకరిస్తే విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. ప్రభావితులకు టీడీఆర్ బాండ్ల జారీ, భవన నష్టపరిహారం అందజేతను త్వరితగతిన పూర్తి చేస్తామని కమిషనర్ చెప్పారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎంఈ సునీల్, డిఈ ఫనిరాం, డిసిపి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లేలా చర్యలు తీసుకుంటాం



విశాలాంధ్ర – గోనెగండ్ల: రైతులు తమ దృష్టికి తీసుకొని వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని కేంద్ర ఉద్యాన మంత్రిత్వ శాఖ డిప్యూటీ కమిషనర్ డా.బీజే బ్రహ్మ తెలిపారు. మంగళవారం మండలంలోని గాజులదిన్నె, గోనెగండ్ల గ్రామములో ఉల్లి పంటల సాగు, ఉత్పత్తి, విస్తీర్ణ అంశాలను కేంద్ర బృందం సభ్యులు పరిశీలిం చారు. కేంద్ర ఉద్యాన మంత్రిత్వ శాఖ డిప్యూటీ కమిషనర్ డా.బీజే బ్రహ్మ రైతులతో మాట్లాడుతూ ఉల్లి పంటను ఎప్పటినుండి సాగు చేస్తున్నారు. ఏ సీజన్ లో పండిస్తున్నారు. ఎలాంటి రకాలు పండిస్తు న్నారు. ఎకరానికి ఎంత ఆదాయం వస్తుంది. మార్కెట్ లో ధర ఏ విధంగా ఉంది. అనే వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. వారు పండించే సమయంలో ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు కావాలని రైతులను ఆరా తీశారు. పంటవేసే సమయానికి ప్రభుత్వం నుండి నాణ్యతతో కూడిన విత్తనాలు ఇప్పించాలని, పండించిన పంటకు కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని రైతులు కేంద్ర సభ్యుల దృష్టికి తీసుకొని రాగా సంబంధిత సమస్యలు నోట్ చేసుకొని వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర సభ్యులు మనోజ్, రాజీవ్ కుమార్, హేమంగా భార్గవ్, శరవణన్, రాష్ట్ర ఉద్యాన శాఖ అధికారి కార్యా లయం నుండి ఉప సంచాలకులు జమదగ్ని, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, హార్టికల్చర్ అధికారు లు, ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ, ఏఓ హేమలతలు తదితరులు, పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలం



విశాలాంధ్ర – ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన కార్మికుల అవుట్సోర్సింగ్ ఉద్యోగాలను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునప్ప తెలిపారు. మృతి చెందిన మున్సిపల్ కార్మికుల కుటుంబాల సభ్యుల రిలే నిరాహార దీక్షలను రెండో రోజు మంగళవారం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు ప్రారంభించారు. ఈ దీక్షలకు ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ప్రసాద్‌లు అధ్యక్షత వహించారు. ఈ దీక్షను ఉద్దేశించి ఎస్.మునెప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూర్ మున్సిపాలిటీలో ఏండ్ల తరబడి పారిశుద్ధ పని చేస్తూ 13 మంది కార్మికులు మృతి చెందడం జరిగిందని, మరణించిన కుటుంబ పిల్లలకు మున్సిపాలిటీలో పిల్లలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాల్సి ఉండగా అందుకు భిన్నంగా కమిషనర్ వ్యవహరించడం దారుణమని తెలిపారు. ఐదేళ్ల నుండి నిత్యం కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ కాలయాపన చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలని, గత ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డిని, ప్రస్తుత ఎమ్మెల్యే బీవీ జగనేశ్వర్ రెడ్డి చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న స్పందించడం లేదని వారు తెలిపారు. ఈ దీక్షకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నారాయణ, రాజేంద్ర, విజయ్, ఈ దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజేంద్ర మున్సిపల్ కార్మికులు ఎల్లప్ప, శివ కృష్ణ, ప్రతాప్, భీమన్న గౌడ్, లక్ష్మన్న, కార్మికుల యోహాను, ఈరన్న, విక్రం, యాకోబు, వెంకట రాముడు, రాజు, రవి, శివ, వీరేష్ పాల్గొన్నారు.

మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర –దేవనకొండ: మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని తక్షణమే పునఃప్రారంభించాలని, మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. మంగళవారం దేవనకొండకు వచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరిని కలిసి ఏఐఎస్ఎఫ్ మండల బృందం వినతిపత్రాన్ని అందజేశారు. ఆమెతో వారు మాట్లాడుతూ మండలం నిత్యం కరువు, కాటకాలకు నిలయంగా మారిందన్నారు. కరువుతో పాటు నిరక్షరాస్యత అధికంగా ఉందని, ఈ ప్రాంతంలో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని, వెళ్లే సమయంలో వారి పిల్లల చదువులకై ప్రభుత్వ పాఠశాలల్లో వదిలి వెళ్లడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో గత 40 ఏళ్లుగా డీఎస్టీ వసతి గృహం ఉండేదని, పక్కా గృహం లేదని, ఇతర కారణాలు చూపి, నిర్వహణ లోపంతో మూసివేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మనోజ్, రవి, నరేష్, విశ్వనాథ్, భూపతి, మధు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల గైర్హాజర్ తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం



విశాలాంధ్ర–గూడూరు: పేద ప్రజలకు వైద్యం అందించాల్సిన వైద్యులు విధులకు డుమ్మా కొడుతూ ఇష్టానుసారంగా వ్యవహరించడంతో వైద్యులపై ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గూడూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆస్పత్రి సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్ మూడు నెలల నుండి ఆసుపత్రికి రావడంలేదని తనిఖీల్లో బయటపడింది. ఆసుపత్రికి వచ్చే రోగులకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బొమ్మ ఉన్న స్టిక్కర్‌పై ఓపీ రాసిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది. దీంతో వైద్యులు, వైద్య సిబ్బందిపై ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అసహనం వ్యక్తం చేస్తూ, గూడూరు వైద్య సిబ్బంది ఇంకా జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఉంటున్నట్లు భ్రమపడుతూ కూటమి ప్రభుత్వం పట్ల నిర్లక్ష్య ధోరణితో చూస్తున్నారని మండిపడ్డారు. ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్ విధులకు డుమ్మ కొడుతూ జిల్లా జనరల్ ఆస్పత్రిలో పైరవీలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తద్వారా రోగులు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని మండి పడ్డారు. త్వరలో ప్రభుత్వ ఆసుపత్రిలపై నిరంతర నిఘా ఉంచి రోగులకు మేలుగైన సేవలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రోగులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మెడికల్ ఆఫీసర్ సేఫియా బేగం, జూనియర్ అసిస్టెంట్, స్టాఫ్ నర్సు, ఫార్మసిస్ట్, టెక్నీషియన్ తదితరులు ఉన్నారు.

అరికేర గురుకుల వివాదం మళ్లీ హాట్ టాపిక్



విశాలాంధ్ర –ఆలూరు: మండలం అరికెర డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల బాలుర వసతి గృహం ప్రస్తుతం పలు వివాదాలతో హాట్‌టాపిక్‌గా మారింది. హాస్టల్‌లో పిల్లల ఆగచట్లు ఉన్నాయన్న ఆరోపణలతో పాటు, కొంతమంది ఉపాధ్యాయుల ప్రవర్తనపైనా తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో పనులు చేయిస్తున్నారని, వారు అనవసర ఒత్తిడులు ఎదుర్కొంటున్నారని తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. వీటిపై మంగళవారం కొన్ని పత్రికలో వార్తలు వెళ్ళబడ్డాయి. అందులో భాగంగానే జిల్లా అధికారి డిసిఓ శ్రీదేవి, మంగళ వారం అరికేర గురుకులలో విచారణకు వచ్చింది. విచారణ కోసం వచ్చిన అధికారిణిని వివరణ కోసం విలేకరులు సంప్రదించగా, ప్రశ్నలకు దూరంగా ఉండటమే కాకుండా స్పందించకుండా వెళ్లిపోయింది. దీంతో స్థానికుల్లో, విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. విలేకరుల సమక్షంలోనే తొమ్మిదో తరగతి చదువుతున్న ఒక విద్యార్థి, ఆర్ట్ టీచర్ అక్షయ్య తనను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని విన్నవించినప్పటికీ, అధికారి ఆ విద్యార్థిని మందలించి పంపించింది. ఏంటా విద్యార్థి బాధను చెబుతున్న పట్టించక పోవడంపై డీసీఓపై తల్లిదండ్రులు ఆగ్రవేశంగా ఉన్నారు. ఆయనకు వత్తాసు పలుకుతూ ఆయనకి మానసిక స్థితి సరిగ్గా లేదని చెప్తుంది. ఈ విషయంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఆయనతో ఎంతో పుచ్చుకునేందో ఆమె అనే విధంగా మాటలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై స్థానికులు విద్యార్థుల మాట వినడానికే ఈ విచారణ కదా, మరి విద్యార్థి చెప్పిన బాధను ఎందుకు పట్టించుకోలేదు, అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇంత తీవ్రమైన ఆరోపణల ఈ పాఠశాలపై ఉన్న, ఉన్నతాధికారులు ఇప్పటికీ ఏ చర్యలూ తీసుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అయినా ఈ అంశంపై కూడా అధికారులు స్పందించకపోవడంతో, ఈ అవకతవకలకు ఎవరు వత్తాసు పలుకుతున్నారు అనే చర్చ సాగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల వెంటనే సెక్యూరిటీ గార్డు తిమ్మప్పపై, ఆర్ట్ టీచర్ అక్షయ్యపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే విద్యార్థుల భద్రత ప్రమాదంలో పడుతుందని హెచ్చరిస్తున్నాయి. ఇది ఇలాగ కొనసాగితే కచ్చితంగా తాము జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

పత్తికి మద్దతు ధర రూ.12 వేలు ఇవ్వాలి

విశాలాంధ్ర– గూడూరు: పత్తికి గరిష్టంగా రూ. 12 వేలు మద్దతు ధర ప్రకటించి పత్తి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయక కార్యదర్శి డి.శ్రీనివాసరావు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో నేడు రేపు ఆదోనిలో జరిగే పత్తి రైతు రాష్ట్ర సదస్సు కార్యక్రమానికి సిపిఐ నాయకులు మంగళవారం కర్నూలు నుండి ఆదోనికి బయలుదేరారు. మార్గమధ్యలో గూడూరు మండలం పెంచికలపాడు సమీపంలో ఉన్న మంజిత్ పత్తి మిల్లును సిపిఐ బృందం సందర్శించి స్థానిక పత్తి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీసీఐ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ లో రైతులు పత్తి పంటను అధిక సంఖ్యలో సాగు చేశారని, అధిక వర్షాల కారణంగా పత్తికి గులాబీ రంగు తెగులు సోకి పత్తి ఉత్పత్తులు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. రైతుల కష్టనష్టాలను గుర్తించి కూటమి ప్రభుత్వం పత్తికి రూ.12 వేలు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కర్నూల్ టౌన్ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి చింతల మహేష్, రైతులు మద్దిలేటి, ఆర్ కొంతలపాడు మహేష్, ఈశ్వరయ్య, హుసేనాపురం పెద్ద చాంద్బాషా, గోకులపాడు సోమన్న, పోల్కలు కిష్టన్న, కిష్టాపురం గురుమూర్తి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర–పత్తికొండ: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డిజిటల్ ఎక్స్ రే విభాగాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలు సంపూర్ణంగా అందాల న్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు వస్తున్నామని, తమ ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలో ఆసుపత్రిలో మినరల్ వాటర్ సదుపాయం, ఆపరేషన్ థియేటర్ వంటి వసతులు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆసుపత్రి ఆధునీకీకరణ పనుల కోసం ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని తమ దృష్టికి తీసుకు రావడం జరిగిందని, త్వరలోనే పూర్తిస్థాయిలో వైద్యులను నియమించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కల్పన, డాక్టర్ హారిక, మణిదీప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సాంబశివారెడ్డి, సురేష్ కుమార్, బత్తిన లోకనాథ్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత కింద ఈ నెల 19వ తేదీన

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత కింద ఈ నెల 19వ తేదీన రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు జమ చేయనుందని, అన్ని నియోజకవర్గ కేంద్రాలు, రైతు సేవా కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమం జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆర్డీవోలు, వ్యవసాయ శాఖ ఏడీలు, తహసీల్దార్లు, మండల వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది తదితరులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2.72 లక్షల మంది రైతులకు రూ.181 కోట్లు ప్రభుత్వం జమ చేయనుందని తెలిపారు. ఒక్కో రైతు ఖాతాలో కేంద్రం వాటా రూ.2 వేలు, రాష్ట్ర వాటా రూ.5 వేలు చొప్పున మొత్తం 7 వేలు జమ కానుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి కోయంబత్తూరు నుండి, ముఖ్యమంత్రి కడప జిల్లా కమలాపురం నుండి పాల్గొననున్నారని, నిధుల విడుదల కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అన్ని నియోజకవర్గ కేంద్రాలు, రైతు సేవా కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమం జరగాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

హాస్టళ్లకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర – ఎమ్మిగనూరు: ప్రభుత్వ హాస్టళ్లకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శు అబ్దుల్ ఖాదర్, విజేంద్రలు కోరారు. పట్టణంలో ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థుల వడ్డించే భోజనం మేనూ పాటించాలని కోరుతూ హాస్టల్ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ వలిబాష వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ నాయకులు గఫూర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ పిల్లలకు పౌష్టికాహారం అందించాలంటే పెరిగిన ధరలు అనుగుణంగా విద్యార్థుల మిస్ చార్జీలు పెంచాలని వారు తెలిపారు. హాస్టల్లో ఖాళీగా ఉన్న కమ్మాటి, వాచ్మెన్, వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని వారు కోరారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇర్ఫాన్, సాహిత్, హనుమంతు,రవి, శిక్షావలి, రమేష్, రవి, సురేష్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు వద్దు.. చదువే ముద్దు

విశాలాంధ్ర –హొళగుంద: బాల్య వివాహాలు వద్దని చదివేముద్దని వందవాగాలి హై స్కూల్ హెడ్మాస్టర్ నీలకంఠ అన్నారు. ఎంవీఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. హెడ్మాస్టర్ నీలకంఠ మాట్లాడుకుంటూ బాల్య పిల్లల అక్కని పిల్లలపై పని భారం వద్దని అన్నారు. పిల్లల కష్టం దేశానికేనని బాల్యవివాహాలు జరుపవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు అలాగే పిల్లలను పాఠశాలలు చేర్పించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎం వి ఎఫ్ కన్వీనర్ సేవా నాయక్,ఆర్గనైజర్లు సులోచన, విజయ్, భారతి, మౌలాసాబ్, సెక న్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి : ఎమ్పీడీవో

విశాలాంధ్ర – నందవరం: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, అందుకు పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శిస్తూ ఉండాలని ఎంపీడీవో వై.పుల్లయ్య అన్నారు. మంగళవారం టి.సోమల గూడూరు గ్రామమాన్ని సందర్శించి కొత్తగా దర ఖాస్తు చేసుకున్న హౌసింగ్ లబ్దిదారుల గృహాలకు వెళ్లి విచారించి, గ్రామంలో సిసి రోడ్లు ఎక్కడెక్కడ కావాలో ఆ వీధులను పరిశీలించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించే హరిత రాయబారులను, చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించి, చెత్త నుండి సంప్రదాయ కేంద్రంలో సందర్శించి హరిత రాయబారులకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రం సందర్శించి, చిన్న పిల్లలకు, బాలింతలు, గర్భిణీ స్త్రీలకు ఇచ్చే పౌష్టిత ఆహారము అందించే రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మిట్టసోమాపురం గ్రామంలో త్రాగునీటి వృథాపై ప్రజల నుండి వచ్చిన పిజిఆర్ఎస్ కంప్లయింట్‌ను పరిశీలించారు. డిప్యూటీ ఎంపిడిఓ సందీప్, టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి, చంద్ర శేఖర్, హౌసింగ్ ఏఈ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలి

విశాలాంధ్ర – క్రిష్ణగిరి: మండల కార్యాలయంలో నేడు జరిగే శిక్షణ కార్యక్రమానికి సర్పంచులు ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తప్పక హాజరు కావాలని ఎంపీడీవో మోహన్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 21న కంబాలపాడు గ్రామంలో వివిధ గ్రామాల అంబాసిడర్ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 26వ తేదీన మండల ఎంపీడీవో కార్యాలయంలో పొదుపు గ్రూపు లీడర్లకు పర్యావరణం పరిరక్షణ పచ్చదనం పరిశుభ్రత పై శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

బేతేల్ చర్చి అక్రమాలపై చర్చి బిలీవర్స్ ఆందోళన

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల బేతేల్ చర్చిలోజరుగుతున్న అక్రమాలపై విశ్వాసులు మంగళవారం సాయంత్రం స్థానిక నిశాంతి భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చి బిలీవర్స్ పీరయ్య, రాజు,సుధాకర్, విజయుడు, శ్యాసన్, ఇజక్ సామ్యూల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రదర్ రవి అనే వికలాంగుడు చర్చిలో ఆదివారం ప్రార్థన ముగిసిన తర్వాత భోజనం చేస్తున్న సమయంలో ప్రవీణ్ అనే వ్యక్తి భోజనం తినకూడదంటూ దుర్భచనాలు పలికి దౌర్జన్యంగా ప్రవర్తించాడని, రవిని అడ్డుకున్న భార్యా, కుమారుడిపై దాడికి యత్నించాడని తెలిపారు. ఈ సందర్భంగా జోక్యం చేసుకున్న పీరయ్యను ప్రవీణ్ బెదిరించాడని, కొంతమంది పెద్దలతో కలిసి తనపై దాడి చేయడానికి కుట్ర పన్నాడని పీరయ్య ఆరోపించారు. టైటస్ విజయ్‌కుమార్ అనే వ్యక్తి 2020లో హెబ్రోన్ పేరుతో నకిలీలేఖ తెచ్చుకుని రాయలసీమ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టి, అనుభవజ్ఞులను తొలగించి తన ఆధీనంలోని వారిని నియమించుకున్నాడని, విశ్వాసులిచ్చే కానుకలను తన ఇష్టానుసారంగా వినియోగిస్తున్నాడని, చర్చిలో అకౌంట్స్‌ను టైటస్ పేరుతో నిర్వహిస్తూ అవసరమైనప్పుడు నిధులను డ్రా చేస్తున్నారని వెల్లడించారు. ప్రశ్నించే వారిపై కేసులు వేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రవీణ్‌పై హెబ్రోన్, జెరూసలేం, కర్నూలు, నంద్యాల టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయని, అలాంటి వ్యక్తి చర్చిలో సేవకుడిగా తగని వ్యక్తి అని వారన్నారు.

మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కొత్తపల్లి : మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో కొత్తపల్లి మండల అభివృద్ధి ముందుకు సాగలేదు అన్నారు. తాను ఎమ్మెల్యేగా పదవి చేపట్టిన రోజు నుంచి మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నాను అన్నారు. మండల అభివృద్ధిలో గ్రామస్థాయి అధికారులు మొదలుకొని మండల స్థాయి అధికారులు సమిష్టి కృషితో ప్రజా ప్రతినిధులతో కలిసి అభివృద్ధికి బాటలు వేద్దాం అన్నారు. నియోజకవర్గంలో కొత్తపల్లి మండలం వెనుకబడిన మండలం అని లేకుండా అభివృద్ధి మండలంగా అందరూ చెప్పుకునేలా అభివృద్ధి చేసి చూపించడమే లక్ష్యం అన్నారు. పలు గ్రామాల్లో ఉన్న సచివాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది సమయ వేళలు పాటించకుండా సర్వేల పేరుతో సచివాలయాలలో ఉండకపోతే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. గ్రామస్థాయి అధికారి మొదలుకొని మండల స్థాయి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి అన్నారు. సచివాలయ అధికారులు బయటికి పోతున్నప్పుడు మూమెంట్ రిజిస్టర్ లో ఏ పని మీద బయటకు వెళ్తున్నారని ఖచ్చితమైన సమాచారం రాయాలి అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో అర్హులకు అన్యాయం జరగకుండా చూసుకోవాలి అన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో ప్రభుత్వ కార్యాలయాల ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుంది అన్నారు. నియోజకవర్గంలో తాను ఎక్కడ ఆకస్మికతనికి చేస్తానో తెలియదని ప్రతి అధికారి జాగ్రత్తగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అరుణ నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ సర్పంచులు చంద్రశేఖర్ యాదవ్ లక్ష్మీదేవి విజయ్ కుమార్ పంచాయతీ రరాజ్ ఏఈమద్దిలేటి వ్యవసాయ అధికారి అమీ రున్నిసా బేగం ఏపిఎం పుల్లయ్య ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహమ్మద్ జుబేర్ పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠనాభిరుచి పెంపు

విశాలాంధ్ర - ఆలూరు: మండలంలోని మొలగవల్లి శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలి, సభ్యత్వం తీసుకోవాలి అని సూచించారు. ఇద్దరు విద్యార్థులు వెంటనే సభ్యత్వం పొందారు. ఈ నెల 19న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల కోసం క్రీడల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 20 వరకు జరుగుతాయని అన్నారు. తెలుగు టీచర్ జమాలుద్దీన్, పి.డి.టీచర్ నాగేంద్ర, ప్రవీణ, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

విద్యార్థుల హక్కుల కోసం పోరాడుదాం

విశాలాంధ్ర - హొళగుంద: ఎల్లార్తిలో భారత్ విద్యార్థి ఫెడరేషన్ కర్నూలు జిల్లా 50వ స్వర్ణోత్సవ మహాసభలు వచ్చేనెల ఆలూరులో 4, 5వ తేదీలలో జరుగుతాయని ఆలూరు మండల ఎస్ఎఫ్ఐ నాయకుడు ఉమేష్ మంగళవారం తెలిపారు. మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడు ఎస్కె గిరికి 50వ స్వర్ణోత్సవ మహాసభలకు తరలి రావాలని కోరారు. ఆలూరు మండల కార్యదర్శి ఉమేష్, డీవైఎఫ్ఐ ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి మైన, నాయకుడు ఎస్కె గిరి మాట్లాడుతూ రాబోయే రోజులు విద్యార్థులుకు హక్కులు సమస్యలు కోసం పోరాడానికి మనం భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు.

బీసీ హాస్టళ్లలో వసతులు మెరుగుపరచండి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ శాఖ హాస్టల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ బాబు, రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు, ప్రోగ్రెసివ్ రెవల్యూషనరీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిణి ప్రసూనకి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ పేద బడు గు వర్గాల విద్యార్థుల భవిష్యత్తు హాస్టల్లతో ముడిపడి ఉన్నందున సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు మెరుగు పరచాలని కోరారు. చలికాలం ప్రారంభం కావడంతో విద్యార్థులకు నాణ్యమైన బెడ్ షీట్లు పంపిణీ చేయాలని, మెనూలో నాణ్యత పాటించాలని, విద్యార్థుల భద్ర త దృష్ట్యా సంక్షేమ హాస్టల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనాలి

విశాలాంధ్ర - హొళగుంద: విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనాలని గ్రంథాలయ అధికారి దేవేంద్ర అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం గుణింతాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వం, వ్యాసరచన పోటీలతోపాటు రన్నింగ్ రేస్, వీల్ చైర్, ఇతర క్రీడ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు నాంది పలకాలని కోరారు. సిబ్బంది నాగరాజ్ పాల్గొన్నారు

రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుంద వాల్మీకి సర్కిల్ నుండి సినిమా వరకు అధ్వానంగా ఉన్న రోడ్డుపై ప్రజలు నానా అవస్థలు పడి, రాకపోకలు కొనసాగించారు. ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జీ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం ప్రసాద్ కృషితో ప్రణాళిక నీధుల ద్వారా రూ.1.48 లక్షలతో రోడ్డుపనులకు శ్రీకారం చుట్టారు. జెసిబి యంత్రం ద్వారా రోడ్డును తవ్వి ట్రాక్టర్ ద్వారా చదును చేశారు రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రోడ్డు పనులను నాణ్యతతో నిర్మించాలని ఎన్నో ఏళ్ల నుండి కొత్త రోడ్డు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో రోడ్డు పనులు ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా ఉన్నదని ప్రజలు అన్నారు. వాల్మీకి సర్కిల్ నుండి బస్టాండ్ వరకు రావాలంటే గతుకురోడ్లు, గుంతల మాయ రోడ్లు దాటాలంటే ఎంతో కష్టపడ్డామని వాహనాల యజమానులు తెలిపారు.

ప్రజా సమస్యల వినతి పత్రాలు స్వీకరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో200కు పైగా అర్జీలు స్వీకరించారు. ముఖ్యంగా కొత్త పెన్షన్లు, ఇండ్ల స్థలాలు, ఇళ్లు, భూ సమస్యలు, నీటి కొళాయి కనెక్షన్లు, వీధి లైట్స్, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ గ్రావెల్ తదితర సమస్యపై ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సుమారు 4 గంటల పాటు ఓపికగా నిల్చొని ప్రజల నుంచి వినతిపత్రాలు తీసుకున్నారు. అనంతరం బివి జయ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అర్జీలను సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

యూకే ఫిస్టజన ఇండో-యూరో సింక్రొనైజేషన్‌తో మైలురాయి ఒప్పందం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జి.పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ (అటానమస్) రవీంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్ (అటానమస్) ఇరు కళాశాలలు, విద్యా నైపుణ్యం, ప్రపంచ ఆవిష్కరణ నాయకత్వంవైపు ఓ నిర్ణయాత్మక అడుగు వేశాయి. ఈ నెల 11, 2025న, రెండు సంస్థలు క్యాంపస్‌లో ఆవిష్కరణ, పరిశోధన, వాణిజ్యీకరణ వ్యవస్థాపకతను వేగంగా ట్రాక్ చేయడానికి సిఈఓ ఫిలిప్ అస్మస్, యుకె, సిఈఓ రాజ్ వెంకట్ వంగపండు, ఇండో-యూరో సింక్రొనైజేషన్ (ఐఈస్)తో ఒక మైలురాయి అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఎవరెస్ట్ గ్రీన్ యొక్క కంపెనీ -బిల్డింగ్-యాజ్-ఎ-సర్వీస్ ప్లాట్‌ఫామ్‌కు ప్రత్యక్ష ప్రాముఖ్యతను అందిస్తుంది, పరిశోధన, ఆలోచనలు, ప్రోటో టైప్‌లను వాస్తవ-ప్రపంచ, స్కేలబుల్ స్టార్టప్‌లుగా మార్చడానికి వీలు కల్పిస్తుంది. ఈ చొరవ విద్యా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది, పరిశోధన నాణ్యతను పెంచుతుంది. కొత్త ఆవిష్కరణ ఆర్థిక వ్యవస్థలో పోటీ పడటానికి అవసరమైన నైపుణ్యాలు, ప్రపంచ బహిర్గతంతో విద్యార్థులను సన్నద్ధం చేస్తుంది. ఈ భాగస్వామ్యం తదుపరి తరం ఆవిష్కర్తలను ఎలా రూపొందిస్తుందో, విద్యా వృద్ధిని ఎలా వేగవంతం చేస్తుందో, ప్రభావవంతమైన పరిశోధన, సాంకేతిక అభివృద్ధికి తోడ్పడతాయని చైర్మన్ జీవీఎం మోహన్ కుమార్ తెలిపారు.

పాఠశాల అభివృద్ధిపై విస్తృత స్థాయి సమావేశం..

విశాలాంధ్ర -ఆలూరు: నియోజకవర్గ స్థాయిలో విద్యా విభాగం నిర్వహించిన సమావేశం మంగళవారం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగింది. నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి ఎంఈఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీర్ శాఖల అధికారులు హాజరై, పాఠశాలల అభివృద్ధి, మరమ్మత్తులు, భవనాల సురక్షిత స్థితిగతులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా డీఈఓ శ్యామలపాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అనేక పాఠశాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని, ముఖ్యంగా పైకప్పులు పెచ్చ లూడుతున్న సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రతి మండలంలో ఇలాంటి పాఠశా లలను వెంటనే గుర్తించి, రీమోడిఫికేషన్ కోసం సంబంధిత ఇంజినీరింగ్ విభాగానికి ప్రతిపాదనలు పంపాలని ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఎక్కడైనా పాఠశాలల్లో నిర్మాణాత్మక సమస్యలు, భద్రతా లోపాలు, తక్షణ శ్రద్ధ అవసరమైన అంశాలు కనిపించిన వెంటనే వాటిని తమ దృష్టికి తీసుకు రావాలని డీఈఓ స్పష్టం చేశారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా ఆలూరు మండలం, పరిసర ప్రాంతాల్లోని కొంతమంది పాఠశాలల్లో పైకప్పులు పెచ్చులూడిన అంశం కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిరోజూ భవనాలపై భయం లేకుండా చదువుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాలల సేవా మీటర్లపై సమగ్రంగా చర్చ జరగడం విశేషం. పాఠశాలలు ఎదుర్కొంటున్న బిల్లులు, మీటర్ సమ స్యలు, లైన్ లోపాలు వంటి విషయాలను కూడా డీఈఓ సమీక్షించారు. పాఠశాలల అభివృద్ధి, సురక్షిత వాతావరణం, భవనాల మరమ్మత్తులు వంటి అంశాలపై రెండు గంటలకు పైగా జరిగిన ఈ విస్తృత సమావేశంలో అధికారులు నిర్మాణాత్మక సూచనలు చేయడంతో పాటు, పాఠశాలల నాణ్యతను పెంచే చర్యలు చేపట్టేందుకు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వేలలో పురోగతి కనపరచాలి : సీఈఓ

విశాలాంధ్ర - సి.బెళగల్: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి సర్వేలలో పురోగతి సాధించాలని జిల్లా పరిషత్ సీఈవో నారపరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సీఈఓ నారపరెడ్డి సచివాలయం రెండును తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి, గ్రామాల్లో చేపడుతున్న సర్వేలో పురోగతి కనపరిచి ఆన్‌లైన్‌లో హాజరు నమోదు కనపరచాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ముందు నిర్మాణం నిలిపిన సముదాయాల పనులను దృష్టి చారించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి, పరిపాలన అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల జోలికి వెళ్ళకండి

విశాలాంధ్ర - రుద్రవరం: విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నషాముక్త్ భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆయన మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలైన డ్రగ్స్, గాంజా, మద్యం, స్మోకింగ్ లకు పోయి జీవితాలను నాశనం తీసుకోవద్దన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువులో మెరుగైన ఉత్తీర్ణతలను సాధిస్తూ సమాజంలో క్రమశిక్షణ కలిగి నడుచుకుంటే అటు తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకు రావాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, పలువురు ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చోరీకి పాల్పడిన నిందితుని అరెస్టు

విశాలాంధ్ర - సి.బెళగల్: కొన్ని రోజుల క్రితము బంగారు ఆభరణాలు, వెండి అలాగే నగదును దొంగతనం చేశాడని నిందితున్ని మంగళవారం అరెస్టు చేయడం జరిగింది. మండల పరిధిలోని తిమ్మందొడ్డి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం బంగారం, వెండి, లక్ష రూపాయల నగదును దొంగతనం చేసిన కేసులో నిందితుని తన సిబ్బందితో కలిసి అరెస్టు చేసినట్లు ఎస్సై వేణుగోపాల్ రాజు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మం దొడ్డి గ్రామానికి చెందిన గిర్ని వెంకటేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని నుండి తొమ్మిది తులాల బంగారం, 55 తులాల వెండి మరియు లక్ష రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. అరెస్టు చేసిన నిందితున్ని డీఎస్పీ బాబు ప్రసాదు, సీఐ తబ్రేజ్, నిందితున్ని రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు.

యాగంటి పల్లె వాసికి డాక్టర్ రేట్

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్: జిల్లా బనగానపల్లె మండలం యాగంటి పల్లె గ్రామానికి చెందిన ఎం.సుబ్బ రాజు కు హైదరాబాదులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ డాక్టర్ రేట్ ను ప్రధానం చేసినట్లు ఆయన మంగళవారం తెలిపారు. యాగంటి పల్లె గ్రామానికి చెందిన క్రీ.శే.మారం మద్దిలేటి, మారం చెన్నమ్మ దంపతుల కుమారుడు డాక్టర్ ఎం.సుబ్బరాజుకు "కాస్ట్ జెంజర్" అండ్ సోషియో ఎకనామిక్స్ పర్స్పెక్టివ్ ఇన్ కొలుకలూరి ఇనాక్ సెలెక్ట్ షార్ట్ స్టోరీస్ అనే అంశంపై ఇంగ్లీష్ విభాగం ప్రొఫెసర్ కె.రాణి రజిత మాధురి ఆధ్వర్యంలో పరిశోధన చేసి హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ లో డాక్టరేట్ పొందారు. గతంలో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదులోని డిపార్ట్మెంట్ ఆఫ్ కంపారిటివ్ లిటరేచర్ విభాగంలో ప్రొఫెసర్ భీమయ్య ఆధ్వర్యంలో ఎంఫిల్ పూర్తి చేశారు. ప్రస్తుతం డాక్టర్ ఎం.సుబ్బారాజు హైదరాబాదులోని సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్‌లోనే డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. డాక్టర్ సుబ్బరాజుకు డాక్టరేట్ ప్రధానం చేయడంతో గ్రామ ప్రజలు, గురువులు సంతోషం వ్యక్తం చేశారు.

శ్రీశైలంలో మంగళవార పూజలు

విశాలాంధ్ర - శ్రీశైలం: ప్రముఖశైవక్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రంలో లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ దేవస్థానం వారు మంగళహారము ఉదయం ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యస్వామికి నందీశ్వరునికి సాయంకాలం బయలు వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుబ్రహ్మణ్య స్వామికి ప్రతి మంగళవారం కృత్తికా నక్షత్రం షష్టి తిథి రోజుల్లో నందీశ్వరునికి ప్రతి మంగళవారం, త్రయోదశి రోజున క్షేత్రపాలకుడైన బయలు వీరభద్ర స్వామికి ప్రతి మంగళవారం, అమావాస్య రోజు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ దేవస్థానం వారే లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక దేవత మూర్తులకు ఇష్టమైన తీధి వారపూజలను నిర్వహించడం జరుగుతుంది ఇందులో భాగంగా దేవత మూర్తులకు ఇష్టమైన తిది వార నక్షత్రపు రోజుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం వలన క్షేత్ర అభివృద్ధితో పాటు క్షేత్రానికి వచ్చే భక్తుల కోరికలు త్వరగా తీరుతాయని దృఢ సంకల్పంతో దేవస్థానం వారు ఈ పూజలను లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ నిర్వహించడం జరుగుతుంది ఈ విశేష కార్యక్రమంలో ఆలయ అర్చక వేద పండితులు ఆలయ అధికారులుపాల్గొన్నారు.

మాదకద్రవ్య రహిత సమాజంగా మారుద్దాం

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నగర పాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం భాగంగా కొండారెడ్డి బురుజు వద్ద ఉద్యోగులు, సిబ్బందితో మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కేంద్ర సామాజిక న్యాయ సాధికారిత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ గొప్ప ప్రాజెక్టు అని తెలిపారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం, వ్యసనగ్రస్తులను గుర్తించి వారిని దాని నుండి విముక్తులను చేయడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని కమిషనర్ తెలిపారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి దేశాన్ని ప్రగతి వైపు నడిపించాలని సూచించారు. మాదక ద్రవ్యాల దుష్పరిణామాలు, అక్రమ రవాణాను నిరోధించడం ప్రతి పౌరుడి బాధ్యతగా అన్నారు. ఉద్యోగులు సైతం మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజేసి ఆరోగ్య భారత్ కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ జునైద్, కార్యదర్శి నాగరాజు, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి

విశాలాంధ్ర - కోడుమూరు : ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని కర్నూలు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అధికారి హెచ్.గోవింద నాయక్ అన్నారు. మంగళవారం కోడుమూరు చేరుకున్న ఆయన సి.బెలగళ్ ఎంఈఓ2 ఆదాంభాషతో కలిసి జీవిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గత సంవత్సరం ఫలితాలను సమీక్షించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈసారి పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు తల్లి దండ్రులు, విద్యార్థుల సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలకు అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సకాలంలో సిద్ధం చేయాలని పాఠశాల హెచ్ఎం జె.రామ చంద్రుడును ఆదేశించారు. ఉపాధ్యాయులు ఉస్మాన్ బాష, రత్నా నాయక్, ఆదాం షరీఫ్, నవీనే పాటి, సోమశేఖర్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

భూమాత రక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర - మంత్రాలయం: నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలోని స్థానిక చట్నీ హళ్లి గ్రామ రైతు భరోసా కేంద్రం భూమాత రక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్త పి సుజాతమ్మ రైతు పంటల దిగుబడుల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ మాట్లాడుతూపత్తి పంట రైతులు రైతు సేవ రైతు సేవ కేంద్రాలలో సీఎం యాప్ లలో రిజిస్టర్ చేసుకొని కపాస్ కాటన్ లలో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.

మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : యువత మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి అన్నారు. పట్టణంలోని అనంత మరియు ప్రజ్ఞా కళాశాలలో మున్సిపల్ కమిషనర్ కిషోర్ ఆదేశాల మేరకు నష ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు. డ్రగ్స్ కు దూరంగా ఉంటే మంచి ఆరోగ్యం ఉత్తమ జీవనం లభిస్తాయని ఆయన సూచించారు. సమాజంలో మార్పు తీసుకొని రావడానికి ప్రతి విద్యార్థి బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞ కళాశాల కరస్పాండెంట్ హేమలత రెడ్డి, సానిటరీ సెక్రటరీలు అరుణ్, కృష్ణ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

యాగంటిలో ఉమామహేశ్వర స్వామి కల్యాణం

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్ : మండలంలోని యాగంటిలో వెలిసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణం ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి డి పాండురంగారెడ్డి, యాగంటి పల్లె మౌళిశ్వర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బ్యాంకు వద్ద ఖాతాదారుల నిరసన

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని రామాపురం గ్రామంలో గల బ్యాంకు వద్ద ఖాతాదారులు తమ ఖాతాలను హెూల్డ్‌లో నుంచి తీసివేయాలి అని నిరసన తెలిపారు. 2019లో రామాపురం బ్యాంకులో పని చేస్తున్న గోల్డ్ అప్రైజర్ చేతివాటం ప్రదర్శించి నకిలీ బంగారం తాకట్టుపెట్టి ఖాతాదారుల పేరున రుణాలు తీసుకోవడం అప్పట్లో సంచలనంగా మారింది. అప్పట్లో ఈ విషయంపై పోలీసులు కేసునమోదు చేశారు. ఆరు సంవత్సరాలగా ఈ విషయంపై బ్యాంకు అధికారులు రైతులకు సరైన సమాధానం చెప్పకపోవడంతో పాటు తమకు చెందిన బ్యాంకు ఖాతాలను హెూల్డ్‌లో ఉంచి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధిత ఖాతాదారులు ఆరోపిస్తున్నారు. చుట్టుప్రక్కల గ్రామాలైన సింగనపల్లి, చనుగొండ్ల, రామాపురం, అవుకు తదితర గ్రామాల్లోని సుమారు 19 మంది ఖాతాదారులు తమకు న్యాయం చేయాలి అని బ్యాంకు వద్ద నిరసన తెలిపి ఆవేదన వ్యక్తం చేశారు.

పాఠశాల ముందు బంకులు వెంటనే తొలగించండి

విశాలాంధ్ర - కోడుమూరు: పట్టణంలోని గుంతకంటి వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ వెంబడి ఏర్పాటు చేసుకున్న బంకులను తక్షణమే తొలగించాలని కర్నూలు డిఎల్‌పిఓ టి.లక్ష్మి యజ మానులకు హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం మండలంలో పర్యటించిన ఆమె పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. డిఎల్‌పిఓ లక్ష్మి గ్రామ పంచాయతీ సిబ్బందితో మాట్లాడుతూ స్వర్ణ పంచాయతీ కార్యక్రమం కింద ఇంటి పన్నుతో ఆధార్, మొబైల్ నెంబర్ల అనుసంధానం తప్పనిసరి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో జివిఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం జే రామచంద్రుడు పాఠశాల సిబ్బందితో కలిసి డిఎల్‌పిఓ లక్ష్మిని కలిసి పాఠశాల ప్రహరీ గోడ ముందు అక్రమంగా ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్లు, బంకులు, చిల్లర దుకాణాల తొలగింపు చర్యలపై చర్చించారు. బంకుల వల్ల విద్యార్థుల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని వివరించారు. ఈఓఆర్డీ మంజుల, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఇప్పటికే ఫైనల్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. పాఠశాల ముందు బంకులను తొలగించడంలో ఎలాంటి రాజీ ఉండదని, జిల్లా అధికారులు ఈ విషయంలో సీరియస్‌గా ఉన్నారని, వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలని డిఎల్పిఓ ఆదేశించారు. అంతకుముందు మండలంలోని అమ్మడగుంట్ల, గోరంట్ల గ్రామాల్లో శానిటేషన్ కార్యక్రమంపై డిఎల్‌పిఓ టి.లక్ష్మి, ఈవోఆర్డి మంజులతో కలిసి విస్తృత పర్యటన చేపట్టారు. గ్రామాల్లో పారిశుద్య పనులు, చెత్త నిర్వాహణ, మురుగు తొలగించడం వంటి పారిశుద్య నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సురేష్, హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ కిషోర్, గాజుల కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రమ శిక్షణతో ఉన్నత చదువులు చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోయిలకుంట్ల ఇంచార్జ్ ఎక్సైజ్ సిఐ సందీప్ యాదవ్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో నష ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల ఇంచార్జీ సిఐ సందీప్ యాదవ్, కోవెలకుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, లెక్చరర్ రామలింగారెడ్డి, కోవెలకుంట్ల ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది హనుమంతు,వెంకటసుబ్బయ్య,రమేష్ జగదీశ్వరీ కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.